నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
25 డిసెంబర్ 2025



## బాబానగర్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, డిసెంబర్ 24 (నినాదం):**

మల్లాపూర్ డివిజన్ పరిధి బాబానగర్ కాలనీ పార్ట్ (నాచారం)లో 75 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, భూగర్భ డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లు. ఈ కార్యక్రమంలో డిఈ రూపా, ఏఈ శ్రవంతి, జల మండలి డిజిఎం సతీష్, మేనేజర్ సిరాజుద్దీన్, వర్క్ ఇన్స్పెక్టర్ బిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొన్నాల మహేందర్, జెర్రిపోతుల విజయభాస్కర్, సంతోష్ గౌడ్, భూపాల్ రెడ్డి, విటల్ యాదవ్, గణేష్, బాలమణి, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమి క్రిస్మస్ వేడుకలు

**అల్వాల్, డిసెంబర్ 24 (నినాదం)**

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని దుర్గా నగర్ బేతనియ చర్చి లో సిజిఎం ఫౌండర్ పాస్టర్ పి జాన్ పాల్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, మైనారిటీ కంటోన్మెంట్ . మల్కాజ్గిరి ఇన్చార్ సంజీవరావు పాస్టర్లు బెన్వార్ సత్తయ్య తో కలిసి కేక్ కటింగ్ చేయడం జరిగింది అనంతరం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డివిజన్ పరిధిలోని దొడ్ల బస్తి లో 12 లక్షల రూపాయలతో ఓపెన్ నాలా పై స్లాబ్ నిర్మాణ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్ జి ఎన్ వి సతీష్ కుమార్ కాలనీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి డివిజన్ అధ్యక్షులు సత్యమూర్తి బాబు సత్యనారాయణ సంపత్ రావు, బ్రహ్మయ్య చర్చి కమిటీ సభ్యులు ఇస్సాకు, క్రాంతి, యేనా, సంజు రాము దాసు కార్తీక్ జింక శ్రీనివాస్ ఇజ్రాయిల్ యాకోబ్ తదితరులు పాల్గొన్నారు



## ప్రయాణికులతో మర్యాదగా మెలగాలి

**- మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య**
**- ఆటో – టాటా డ్రైవర్లతో సమావేశం**

**కొత్తగూడెం, డిసెంబర్24(నినాదం)**

ఈ నెల 29, 30 తేదీలలో భద్రాచలంలో వైభవోపేతంగా నిర్వహించనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా, భక్తులు, ప్రయాణికుల నుండి వసూలు చేయవలసిన ప్రయాణ ఛార్జీల రేట్లపై ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ.. ప్రయాణికులతో మర్యాదగా వ్యవహరించాల్సిన విధానం, రోడ్డు నియమ నిబంధనల పాటింపు అంశాలను ఆటో యూనియన్, టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులకు వివరించారు. నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది శివయ్య, భీముడు తదితరులు, ఆటో డ్రైవర్లు, టాటా మ్యాజిక్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డును పరిశీలించిన డిఈ

**రాజేంద్రనగర్, డిసెంబర్ 24 (నినాదం) :**

జి.హెచ్.ఎం.సి పరిధిలోని మణికొండ సర్కిల్ పురజనులకు తీవ్ర ఇబ్బందికరముగా నెలకొన్న ట్రాఫిక్ సమస్యలలో ప్రధానముగా సెక్రటేరియట్ కాలనీ, సాయిరాం కాలనీ కూడలి ప్రఖ్యాతి గాంచిన సంగతీ జగమెరిగిన సత్యం కాగా, ఇక్కడ ఒకవైపు నెలకొన్న వైన్స్, హోటల్, బార్ లు, పాన్ డబ్బాలు ఇంకొక ప్రక్కన హాస్పిటల్, రేణుక ఎల్లమ్మ దేవాలయాలతో పాటు చిరు వ్యాపారుల డబ్బాలు మరియు విద్యుత్ సరఫరా చేసే కరెంట్ పోల్ లు అట్టి జంక్షన్ లో ఆటంకముగా ఉండడం కారణం కాగా, ప్రత్యేకించి రద్దీ సమయాలలో అత్యవసర సేవలు అయిన అంబులెన్స్ మరియు అగ్నిమాపక వాహనాలు కూడా రాలేని పరిస్థితులు ఉన్నావని, తరచూ తీవ్ర ట్రాఫిక్ సమస్య ఎదురవుతున్న దరిమిలా మణికొండ మున్సిపల్ సర్కిల్ అధికారి శివ సాయి మరియు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏ.ఈ సంతోష్ లతో పాటు స్థానిక మాజీ కౌన్సిలర్ భర్త బుద్ధోలు ముత్యాలు, స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, సీనియర్ నాయకులు కుంభగల్ల ధనరాజ్, బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, మహమ్మద్ ఆరిఫ్, సుమన శిని, బాబు రావు, చెరుకూరి బాలాజీ, బిందు, శ్రీధర్, దేవి ప్రియ తది తరులు కలసి ప్రాంత పరిశీలన చేయడం జరిగినది. ప్రస్తుతం పరిష్కార మార్గంగా ఆ ప్రాంతంలో ఉన్న కొన్ని ఎలక్ట్రికల్ పోల్స్ పక్కకు జరిపి, ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేయకుండా ఫ్రీ లెఫ్ట్ టర్న్ కి అనుకూలంగా చర్యలు చేపట్టాలని కోరడమైనది. అందుకు సంబంధిత పై అధికారుల దృష్టికి ట్రాఫిక్ తీవ్ర సమస్య పరిష్కార మార్గంలో భాగముగా స్థానిక నాయకులు చెప్పిన విధముగా పనులు చేపడతామని తెలుపడం జరిగినది.

# క్రీస్తు బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకం

- క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక
- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య
- భద్రాచలం ఆర్టీవో కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు
- పర్యావరణ పరిరక్షణలో భాగంగా కన్వాస్ బ్యాగులు, మొక్కలను పంపిణీ



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్24(నినాదం)**

క్రీస్తు బోధనలు సమస్త మానవాళికి మార్గదర్శకమని, క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని, మతాలకతీతంగా జరుపుకునే పండుగలకు సోదరభావానికి, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. సెమీ క్రిస్మస్ సందర్భంగా భద్రాచలం రవాణా శాఖ యూనిట్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయానికి లెర్నింగ్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల రిజిస్ట్రేషన్ తదితర పనుల నిమిత్తం వచ్చిన దరఖాస్తుదారులు, ఆటో, టాటా మేజిక్ డ్రైవర్ల సమక్షంలో భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య, ముఖ్య అతిథిగా భద్రాచలం తహసీల్దార్ దనియాల వెంకటేశ్వర్లు పాల్గొని కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... క్రీస్తు బోధనల ద్వారా ప్రజలందరూ శాంతి, సహనం, సేవాభావంతో సమాజ హితానికి పాటుపడాలని ఆకాంక్షించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సోదరభావానికి ప్రతీక అని తెలిపారు. మతాలకతీతంగా పండుగలను కలిసి జరుపుకోవడం ద్వారా సామాజిక ఐక్యత మరింత బలపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. అదేవిధంగా, మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ సంగం వెంకటపుల్లయ్య పర్యావరణ పరిరక్షణలో భాగంగా తన కార్యాలయంలో కన్వాస్ బ్యాగులు, మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి వచ్చిన డ్రైవింగ్ లైసెన్స్ దారులు, వాహన రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వాహన యజమానులకు కూడా వాటిని అందజేశారు.

ఈ కార్యక్రమంలో టీజీవో జిల్లా ట్రెజరర్ టి. తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వేముల కామేశ్వరరావు (అసిస్టెంట్ ప్రొఫెసర్), డెక్కా. నరసింహారావు (భద్రాచలం యూనిట్ ప్రెసిడెంట్, టీఎన్జీవో), అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సిబ్బంది శివయ్య, భీముడు తదితరులు, ఆటో డ్రైవర్లు, టాటా మ్యాజిక్ డ్రైవర్ల యూనియన్ నాయకులు జగన్ తదితరులు పాల్గొన్నారు.





## భార్యాభర్తల మధ్య ఘర్షణ... భర్త అదృశ్యం

**జవహర్ నగర్, డిసెంబర్ 24 (నినాదం):**



భార్యాభర్తల మధ్య ఘర్షణ చోటు చేసుకోగా.... భర్త అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ పురపాల సంఘ పరిధి చెన్నాపురం ప్రాంతంలో తోడేటి కనకరాజు భార్య చిట్టెమ్మ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. కనకరాజు (28) ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 4న భార్య భర్తల మధ్య గొడవ చోటు చేసుకోగా భర్త కనకరాజు మనస్థాపం చెంది ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కనకరాజు తల్లి లక్ష్మి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## క్రిస్మస్ పండుగ ప్రేమకు ప్రతీక

**శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ**

**కొత్తగూడెం, డిసెంబర్24(నినాదం)**



క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులకు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొల్లు పద్మ మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, సేవ, త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధించిన మానవతా విలువలు, సోదరభావం, క్షమాగుణం సమాజానికి ఎప్పటికీ మార్గదర్శకాలని తెలిపారు. ఈ పండుగ ద్వారా ప్రతి ఒక్కరి హృదయాల్లో సానుకూలత, ఐక్యత, పరస్పర గౌరవం మరింత బలపడాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో పెరుగుతున్న విభేదాలు, అసహనం తగ్గి... అన్ని మతాల ప్రజలు పరస్పర స్నేహంతో, ఐక్యతతో జీవించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రిస్మస్ పండుగ మనందరికి సేవాభావాన్ని, పేదల పట్ల కారుణ్యాన్ని మరింత పెంపొందించాల్సిన సమయమని తెలిపారు. ముఖ్యంగా యువత యేసుక్రీస్తు జీవితం నుండి స్ఫూర్తి పొంది కష్టపడే స్వభావాన్ని, నైతిక విలువలను అలవర్చుకోవాలని సూచించారు. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించే సేవా కార్యక్రమాలు, ప్రార్థనలు సమాజంలో శాంతి సౌహార్ద వాతావరణాన్ని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం తీసుకురావాలని, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆశలు చిగురింపజేయాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపిటిసి కొల్లు పద్మ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంస్కృతి స్కూల్లో క్రిస్మస్ వేడుకలు

**చేవెళ్ల డిసెంబర్ 24 (నినాదం)**

చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని పామెన శివారులో ఉన్న సంస్కృతి ఇంటర్నేషనల్ స్కూల్లో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ శోభతో కళకళలాడింది. క్రిస్మస్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో పాఠశాల చైర్మన్ శశిపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ రెహానా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వ సందేశాన్ని క్రిస్మస్ పండుగ అందిస్తుందని వారు పేర్కొన్నారు.





## ప్రతీ ఒక్కరూ దైవమార్గంను అనుసరించాలి

**పాలేరు డిసెంబర్ 24 ( నినాదం)**

ప్రతీ ఒక్కరూ దైవ మార్గం ను అనుసరించాలని మంగాపురతండా సర్పంచ్ ధీరావత్ ఆశోక్ రాణి సూచించారు.స్థానిక చర్చిలో బుధవారం జరిగిన ముందస్తు క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని రూ.30 వేల ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆశోక్ రాణి మాట్లాడారు.లోకరక్షకుడు ఏసుక్రీస్తు పుట్టిన రోజు వేడుకలను ఆనందోత్సహాలతో నిర్వహించుకోవాలని సూచించారు.గ్రామంలో ప్రజలు పాడి పంటలతో సుఖ,సంతోషాలతో జీవించేలా ప్రార్ధనలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి,మార్కెట్ కమిటి డైరెక్టర్ సీత్యానాయక్,సొసైటీ మాజీ చైర్మన్ ధీరావత్ బాలాజీ,నాగరాజు,గణేష్,బుడక తదితరులు పాల్గొన్నారు.



## మరకత శ్రీ లక్ష్మీ గణపతికి విశేష పూజలు

**అల్వాల్, డిసెంబర్ 24 (నినాదం)**

కానాజీ గూడ డైరీ ఫామ్ రోడ్ ల వెలిసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో స్వామివారికి బుధవారం రోజులలో వేకువ జామునే సుప్రభాత సేవ ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. దర్బారు సేవలో అన్న ప్రసాద వితరణకు భూదాన యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు వారి గోత్రనామాలను శ్రీవారికి తెలియజేయడము ఆలయ సంప్రదాయమని ఆయన చెప్పారు .ఆలయ అభివృద్ధికి, స్థల సేకరణ భూదాన మహా యజ్ఞమునకు విరాళాలు అందించాలని భక్తులను విజ్ఞప్తి చేశారు .ఆలయ అభివృద్ధికి సుమారు 200 కోట్ల రూపాయల అంచనాతో నిర్మాణాలు, అందులో 50 కోట్ల రూపాయల ను కేటాయించి లక్ష్య సాధన వైపు అడుగులు వేస్తున్నదని ఆయన వెల్లడించారు.

## నిషేధిత గంజాయి పై ఎస్సై సాయికిషోర్ రెడ్డి ఉక్కుపాదం

- కోటి యాభై రెండు లక్షలు విలువ గల 304 కేజీలు గంజాయి పట్టివేత
- పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు, రెండు వాహనాలను సీజ్
- సీఐ నాగరాజురెడ్డి ని, యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి ని అభినందించిన పాల్వంచ డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్





**దమ్మపేట, డిసెంబర్ 24(నినాదం):**


కోటి 52 లక్షల విలువ చేసే సుమారు 304 కేజీల నిషేధిత గంజాయిని మండల పరిధిలోని అచ్చుతాపురం క్రాస్ రోడ్డు వద్ద దమ్మపేట పోలీసులు ఎంతో చాకచక్యంతో గుర్తించి పట్టుకొని గంజాయిని తరలిస్తున్న నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించేందుకు పాల్వంచ డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి నిర్వహిస్తున్నా వాహన తనిఖీలలో భాగంగా విశ్వాసనీయ సమాచారం మేరకు రాజమండ్రి వైపు నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న కంటైనర్ టిఎన్ 73 ఏడి 9515 మరియు ఏర్టిగా కారు ఎంహెచ్14 ఈసీ 5834 నెంబర్లు గల వాహనాలు నకిలీ నెంబర్లను అమర్చుకొని వెళుతుండగా అనుమానం వచ్చిన పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీ నిర్వహించగా పుష్ప సినిమా ఫక్కిలో కంటైనర్ వెనక భాగంలో కింద వైపు ప్రత్యేకమైన గదులను ఏర్పాటు చేసి సుమారు కోటి 52 లక్షల విలువ చేసే 304 కేజీల గంజాయిని రెండు కేజీల బండిల్ చొప్పున ప్యాకింగ్ చేసుకొని తరలిస్తున్నట్లు గుర్తించారని ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే ఇట్టి గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని బానందులి గ్రామము నందు సాదు గురూజీ ఆర్వో చిత్రకొండ ఒరిస్సా వద్ద కొనుగోలు చేసి కారులో రాజమండ్రి వరకు తరలించి కంటైనర్ లో ప్రత్యేకమైన సీక్రెట్ ఛాంబర్ ను ఏర్పాటు చేసుకొని రాజమండ్రి నుండి అశ్వారావుపేట, సత్తుపల్లి, వి ఎం బంజర్, విజయవాడ మీదుగా గంజాయి స్మగ్లర్ విక్రమ్ వద్దకు తరలిస్తున్నట్లు పట్టుబడిన వ్యక్తులు విచారణలో తెలిపారని అన్నారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపై, కొనుగోలు చేసిన వ్యక్తులపై, రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన కంటైనర్ ను, కారును, ఐదు సెల్ ఫోన్ లను వారి వద్ద ఉన్న 4500 నగదును స్వాధీనపరచుకొని సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దిశలోనే గంజాయి రవాణా కు సహకరించిన ఇంకో నలుగురు ఉన్నట్లు తెలిసింది వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకుంటామని డీఎస్పీ షేక్ అబ్దుల్ రహమాన్ తెలిపారు. ప్రస్తుతం గంజాయిని తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతపల్లికి చెందిన వంతల యములయ్య, తమిళనాడులోని ఓబులాపురం కు చెందిన అర్జున్, తమిళనాడులోని చిన్న ఓబులాపురం కు చెందిన షణ్ముగం, తమిళనాడు తిరువళ్లూరు కు చెందిన దివాకర్ లను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఎంతో చాకచక్యంతో నిషేధిత గంజాయి ని తరలిస్తున్న వాహనాలను కనుగొని పట్టుకున్న అశ్వారావుపేట సీఐ నాగరాజు రెడ్డి ని, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డిని మరియు దమ్మపేట పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేతృత్వంలో ఇప్పటికే దమ్మపేటలో మూడుసార్లు గంజాయిని పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసి అక్రమార్కులను పట్టుకోవడం జరుగుతుందని అన్నారు.

## ప్రతి కొనుగోలుపై విధిగా రసీదు పొందాలి

**అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, డిసెంబర్ 24(నినాదం):**

కమీషనర్ పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో వినియోగదారుల దినోత్సవం సందర్భంగా బుధవారం అదనపు కలెక్టర్ సివిల్ సప్లై ఆధ్వర్యంలో వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిజిటల్ న్యాయ వ్యవస్థ ద్వారా త్వరితగతిన సమర్థవంతంగా కేసులు పరిష్కారం అనే కాన్సెప్ట్ రాష్ట్ర



ప్రభుత్వము నిర్ణయించిందని అన్నారు. ఈ నేపథ్యంలో వినియోగదారుడు తాము తీసుకున్న వస్తువుకు డబ్బులు చెల్లించిన రసీదును తప్పక తీసుకోవాలన్నారు. అదేవిధంగా వస్తువుపై నాణ్యతలో లోపం ఏర్పడితే కన్స్యూమర్ ఫోరం లో



ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో డి సి వో సుదర్శన్ డి ఆర్వో, తదితర అధికారులు, రేషన్ షాప్ డీలర్లు, ఎల్ పి జి డిస్టిబుటర్స్ పాల్గొన్నారు.

### పీఎంఈజిపి పథకం
## పారిశ్రామికవేత్తలకు ఎంతో ఉపయోగం
### జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని జ్యోతి





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం):** కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పీఎంఈజిపి పథకం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా పరిశ్రమల శాఖ అధికారిని జ్యోతి తెలిపారు. ఎంట్రపరెన్యూర్ డెవలప్మెంట్ సెంటర్, జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఐకెపి నాగాపూర్, రేవల్లి మండలంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్కీం పై ఎంతో చక్కటి అవగాహన కల్పించారు. ఈ సందరరేగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జ్యోతి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న పీఎం ఈజిపి స్కీం ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, ఉపాధి కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. ఈ పథకానికి ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఎంత శాతం సబ్సిడీ వస్తుంది, ఏ ఏ రంగాల వారు దీనికి అర్హులు అనే అంశాలపై వివరించారు. పీఎంఈజీపి దరఖాస్తు సమయంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా పరిశ్రమల శాఖ కార్యాలయంలో సంప్రదిస్తే వారి సమస్యలకు పరిష్కారం దొరికే విధంగా ప్రయత్నిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ షేక్ నూర్, ఐపిఓ నాగేష్, ఇడిసి మేనేజర్ శ్రీకాంత్, ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి రోడ్డుకు..
## రూ.మూడు కోట్లు మంజూరు
### మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం



**మహదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండల కేంద్రం నుండి గోదావరి రోడ్డుకు 3 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖమంత్రి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు మహదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం మహదేవపూర్ మండల కేంద్రానికి విచ్చేసిన మంత్రి శ్రీధర్ బాబు మహాదేవపూర్ గ్రామ శివారు నుండి గోదావరి వరకు 3 కిలోమీటర్లకు 3 కోట్ల రూపాయలు మంజూరి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఆవరణలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ , ఉప సర్పంచ్ శ్రీజ,కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు రామకృష్ణ, ఇర్షాద్ ఖాన్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి,వార్డు మెంబర్ లు అస్రార్, నయుం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కం అశోక్ ,కడార్ల నాగరాజు, భాస్కర వెంకటరమణ,గట్టయ్య, రాఘవేంద్ర తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్కార్ కరుణిస్తేనే పల్లెల్లో అభివృద్ధి

### గ్రామాల్లో కొలువుదీరిన కొత్త పాలకవర్గాలు
### సవాలుగా మారనున్న నిధుల లేమి
### ఆర్థిక సంఘం నిధులపైనే ఆశలు



**కోదాడ/నినాదం:** గ్రామాభివృద్ధే ధ్యేయంగా కోటి ఆశలతో కొత్త పంచాయతీ పాలకవర్గాలు సోమవారం కొలువుదీరాయి. ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు నూతనంగా గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. దీంతో పల్లెల్లో జోష్ పెరిగి పండుగ వాతావరణం నెలకొంది. ఇటీవల మూడు విడతల్లో పంచాయతీలకు ఎన్నికలు పూర్తయిన విషయం తెలిసిందే. నల్లగొండ ఉమ్మడి జిల్లాలో 1782 గ్రామపంచాయతీలకు గాను 15,586 వార్డుల్లో ఎన్నికలు జరిగాయి. కొత్త పాలకవర్గాలు కొలువుదీరడంతో 23 నెలల నుంచి కొనసాగిన ప్రత్యేక పాలన ముగిసినట్లయింది. ఇన్నాళ్లు గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగడంతో ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి. దీంతో కార్యదర్శులే అప్పులు చేసి గ్రామాల్లో అత్యవసర పనులు చేపట్టారు. ఇక నుంచి పాలకవర్గాలు పగ్గాలు చేపట్టడంతో పల్లెప్రజలు అభివృద్ధిపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు.

**గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలు...**
సర్పంచులు, వార్డు సభ్యులకు గ్రామాల్లో నిధుల లేమి సవాలుగా మారనుంది. కొత్తగా గెలుపొంది ఉత్సాహంగా ఏ పనులైనా చేపడతామంటే ఒక్క రూపాయి కూడా లేకపోవడంతో పాలన అనే సందేహాలు నెలకొన్నాయి. దీనికి తోడు గ్రామాల్లోని పాత సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. గ్రామాల్లోపేరుకుపోయిన పలు సమస్యలు, అప్పుల చిట్టా, పెండింగ్ బిల్లులు చెల్లించడమే వారికి ఇబ్బందిగా మారనుంది. ప్రభుత్వాలు కరుణించి ఆర్థికసంఘం నిధులు విడుదల చేస్తే.. కాస్త ఉపశమనం లభించనుంది. అంతకుముందు 23 నెలలకు సంబంధించి 15వ ఆర్థికసంఘం నిధులు మాత్రమేవిడుదలయ్యాయి. నిబంధల ప్రకారం పాలకవర్గాలు ఉంటేనే కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నిధులను ఆపేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులు ఇవ్వలేదు. దీంతో గ్రామ పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తంగా మారిపోయింది. అటు సర్పంచ్లు చేసిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోగా, ఇటు పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వం చేపట్టిన ఏ ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు రాకపోవడంతో వారు అప్పుల పాలయ్యారు.

**సర్కార్ నిధులిస్తేనే అభివృద్ధి..**
సంఘం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం కూడా కలిపి నిధులు ఇస్తూ పంచాయతీల్లో గత ప్రభుత్వం ప్రతినెలా కేంద్రం ఇచ్చే ఆర్థిక వచ్చింది. దీంతో చిన్న పంచాయతీకి రూ.50 వేలు, పెద్ద పంచాయతీలకు రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు ప్రతి నెలా ఆయా గ్రామాల్లోని జనాభాను బట్టి నిధులు ఇచ్చింది. ఆ నిధులు పారిశుధ్యం, వీధిలైట్ల మరమ్మతు, తాగునీటికి సంబంధించిన మోటార్ల మరమ్మతు, ట్రాక్టర్ల నిర్వహణ, డీజిల్ వంటి అత్యవసరమైన వాటికి అప్పులు తెచ్చి పనులు చేశారు. చివరకు కరెంట్ బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితి నెలకొంది. కొత్త పాలకవర్గాలు కొలువుదీరుతుండడంతో... పాత బిల్లులు చెల్లించాల్సిన బాధ్యత వారిపైనే పడనుంది...

# విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడొద్దు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి,
ఎస్పీ శరత్ చంద్ర పవర్




**నల్గొండ ప్రతినిధి డిసెంబర్ 24( నినాదం) :** విద్యార్థులు గాంజా వంటి మత్తుపదార్థాల బారిన పడకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, శరత్ చంద్ర పవర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన మత్తుమందుల నివారణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని బాలుర రెసిడెన్షియల్ పాఠశాలల్లో గాంజా వంటి మత్తు పదార్థాలను విద్యార్థులు వినియోగించకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ,ఇందుకుగాను పోలీస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమన్వయంతో షెడ్యూల్ ని రూపొందించి మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆయా సొసైటీలకు సంబంధించిన విద్యా సంస్థల్లో మత్తుపదార్థాలపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, మండల వారీగా ఒక షెడ్యూల్ తయారుచేసి స్థానిక ఇన్స్పెక్టర్, ప్రధానోపాధ్యాయుల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సంబంధిత సంక్షేమ శాఖల రీజినల్ కో-ఆర్డినేటర్లు, ప్రిన్సిపాల్స్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. నార్కెట్పల్లి సమీపంలో ఉన్న కామినేని ఆసుపత్రిలోని డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాసులు జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి,గిరిజన,సాంఘిక,బి సి సంక్షేమ శాఖల అధికారులు చత్రు నాయక్,శశికళ,సంధ్య,జిల్లా సంక్షేమ అధికారి కృష?వేణి, తదితరులు ఉన్నారు.

### ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ..
# ప్రజలను చైతన్యం చేయండి





- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**మహదేవపూర్ డిసెంబర్ 24, (నినాదం):** ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యం చేయాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ అన్నారు. బుధవారం మహదేవపూర్ మండల కేంద్రంలో మహాదేవపూర్ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన కేదారి గీత గృహంలో ఆయన కార్యాలకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటమి గెలుపుకు పునాది అని కార్యకర్తలకు అండగా ఉంటానని అభయం ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిని ఏదో కోల్పోయామని భావన ఉండవద్దని సూచించారు. ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త, సైనికుడిలా పనిచేశారని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగాడుతూ ప్రజలను చైతన్యం చేయడంలో ప్రజల్లో గుండెల్లో గులాబీ జెండా చెరగని ముద్రల ఉంటుందని ప్రజా తీర్పు మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, మహిళా పార్టీ అధ్యక్షురాలు ఓడేటి స్వప్న, అలీమ్ ఖాన్, ఆన్కారి ప్రకాష్, పెండ్యాల మనోహర్, తడుకల రమేష్, కలికోట దేవేందర్ పెండ్యాల నరసింహస్వామి, అరుణ తో పాటు పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ మున్సిపాలిటీని
### రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి
### మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, డిసెంబర్ 24 :( నినాదం):** మిర్యాలగూడ మున్సిపాలిటీని రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య, తాగు నీటి సరఫరా, విద్యుత్ సిబ్బందికి పిపిఇ కిట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూమిర్యాలగూడ పట్టణ పారిశుధ్యం, పట్టణ ప్రజల ఆరోగ్యం మున్సిపల్ కార్మికులు, సిబ్బంది చేతిలోనే ఉందని అన్నారు. మున్సిపల్ కార్మికుల బాధ్యత ఒక సామాజిక బాధ్యత లాంటిదని అన్నారు. మనందరం కలిసి మిర్యాలగూడ పట్టణ అభివృద్ధిలో, పారిశుధ్యంలో భాగస్వామ్యులు అవుదామని ఆయన అన్నారు. పట్టణ అభివృద్ధిలో బాగంగా, పట్టణంలోని ప్రధాన చెరువు అయిన పందిర్లపల్లి చెరువు చుట్టూ 4 కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి పరిసరాలు పచ్చని చెట్లను ఏర్పాటు చేయాలని, మంచి పర్యాటక స్థలంగా తీర్చిదిద్దేందుకు నిర?యించామన్నారు. పట్టణంలోని డ్రైనేజ్ వాటర్ అంతా చేరుకునే చిన్న చెరువు తవ్వకానికి, వాటర్ రీసైకిల్ కోసం పలు సంస్థలతో చర్చిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జి.శ్రీనివాస్ మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, ట్రైనీ మున్సిపల్ కమిషనర్లు వినోద్ కుమార్, శ్రీజారెడ్డి, టీపీఎస్ అంజయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, పర్యావరణ ఇంజనీర్ శ్వేత, ఎఇ నవీన్, టిపిబిఓ వినోద్, ఇతర అధికారులు, కార్మికులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### పాకాల తైబందీ ఖరారు చేసిన అధికారులు



**ఖానాపురం, డిసెంబర్ 24 (నినాదం):** నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండలంలోని పాఖాల సరస్సు ఆయకట్టు కింద రబీ వరిపంట సాగు కోసం ఐబీ అధికారులు తైబందిని ఖరారు చేశారు. పాఖాల సరస్సు ప్రస్తుత నీటి మట్టం 28.6 అడుగులు ఉంది. నీటినీల్వను అనుసరించి ఐబీ ఈఈ సుదర్శన్ రావు పాఖాల ఆయకట్టు కింద మొత్తం 18,193 ఏకరాలకు గాను 16,972 ఏకరాల సాగుకు తైబందిని ఖరారు చేశారు. పాఖాల సరస్సుకు గల సంగెం 1,2,3,4 పంట కాలువల కింద 10వేల ఏకరాలు , జాలుబంధం కాలువ కింద 3,515 ఏకరాలు ,తుంగబంధం కాలువ కింద లంబాడి లచ్చుక్క బుర్ర వరకు 1100 ఏకరాలు , పసునూరు కాలువ కింద 1457 ఏకరాలు , మాటువీరారం కాలువ పరిదిలో 900 ఏకరాలు రబీ వరి పంట సాగుకు తైబందిని అధికారులు ప్రకటించారు. జనవరి మొదటి వారంలో నార్లు పోసుకుని ఏప్రిల్ మాసం చివరి కల్లా వరి కోతలు పూర్తి చేసుకోవాలని సూచించారు. పాఖాల సాగునీటిని జనవరి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు ఐబీ ఈఈ సుదర్శన్ రావు తెలిపారు.

# నేరాల నియంత్రణ లక్ష్యంగా పనిచేశాం

### జిల్లా వ్యాప్తంగా తగ్గిన నేరాలు
### ప్రజా భరోసా ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు
### గాంజా అక్రమ రవాణాను అరికట్టాం
### రోడ్డు ప్రమాదాల పట్ల వాహనదారులకు అవగాహన
### రానున్న రోజులలో పూర్తిస్థాయి భద్రత కల్పిస్తాం
### వార్షిక సమావేశంలో వివరాలు
### వెల్లడించిన ఎస్పీ కే.నరసింహ





**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 24 (నినాదం):** నేరాల నియంత్రణ లక్ష్యంగా పని చేశామని జిల్లా ఎస్పీ కే. నరసింహ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీసు సిబ్బందితో కలిసి జిల్లా వ్యాప్తంగా నేరాలను అదుపు చేశామని అన్నారు. ప్రజలకు భరోసా కల్పించడంలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని కొనియాడారు.

**జిల్లా వ్యాప్తంగా తగ్గిన నేరాలు..**
జిల్లా వ్యాప్తంగా నేరాలు తగ్గించడంలో విజయం సాధించామని తీవ్రమైన నేరాలు 42.8 దొంగతనాలు 32 శాతం రోడ్డు ప్రమాదాలు తొమ్మిది 9 ప్రమాద మరణాలు 26.6 శాతం తగ్గించామని పేర్కొన్నారు. ఫిబ్రవరి నెలలో గరిడేపల్లి ,నేరేడుచర్ల ,పాలకీడు మండలాలలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేసి నాలుగు లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని మిరియాల గ్రామంలో జరిగిన హత్య కేసు కు సంబంధించి 43 మందిని అరెస్టు చేసి ఇద్దరిని జైలుకు పంపించామని అన్నారు. 65 లక్షల విలువచేసే 22 క్వింటాల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నామని జీవిత ఖైదు శిక్షను అనుభవిస్తూ పెరోల్ ద్వారా బయటకు వచ్చి ఆరు సంవత్సరాలుగా తప్పించుకొని తిరుగుతున్న ఖైదీని మఠంపల్లి పోలీసులు అరెస్టు చేశారని అన్నారు. అత్యాధునిక సాంకేతిక గల ఇంటిగ్రేటెడ్ సీసీటీవీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేసి జిల్లాలో 600 సీసీ కెమెరాలను అనుసంధానం చేసి ప్రత్యేక బృందంచే ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ 2025 సంవత్సరంలో జిల్లాలో నూతనంగా 500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని తెలిపారు.

**ప్రజా భరోసా ద్వారా జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు..**
ప్రజా భరోసా కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవను అందించడంలో విజయం సాధించామని అన్నారు. ప్రతి సోమవారం జిల్లాలో ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించి బాధితుల సమస్యలను పరిష్కరించామని తెలిపారు. ప్రజా భరోసా కార్యక్రమంలో పూర్తిస్థాయిలో విజయాన్ని సాధించామని , వివిధ గ్రామాలలో 320 , విద్యాసంస్థలలో 60 కార్యక్రమాలను నిర్వహించి మారుమూల ప్రాంతాల ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేసామని అన్నారు. ప్రతి ఫిర్యాదు పిటిషనర్లకు ఆన్లైన్లో రసీదులు జారీ చేశామని తద్వారా ఫిర్యాదుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ,గత సంవత్సరంతో పోలిస్తే 2025 సంవత్సరంలో 42.85 , మహిళల నేరాలు 14 శాతం గణనీయంగా తగ్గాయని తెలిపారు. అవగాహన కల్పించడంలో ముఖ్యపాత్ర పోషించిన షీ టీమ్స్, కళాబృందం చేసిన సేవలను ఆయన కొనియాడారు.

**రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన..**
జిల్లా పోలీసు యంత్రాంగం రోడ్డు ప్రమాదాల పట్ల ఎక్కువ శాతం లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. 2024 సంవత్సరంలో 622 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదు కాగా 2025 సంవత్సరంలో 563 కేసులు నమోదు కావడంతో తొమ్మిది శాతం ప్రమాదాలు తగ్గాయని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో దొరికిన వాహనదారులకు ఈ చలాన్ విధించడంతో పాటు రెండు రోజుల జైలు శిక్షను సైతం అమలు చేశామని అన్నారు.

**గాంజాపై ఉక్కుపాదం..**
గాంజా పై ఉక్కు పాదం మోపామని 2024 సంవత్సరంలో 37 కేసులలో 318 కేజీల గాంజాను స్వాధీనం చేసుకొని 135 మందిని అరెస్టు చేశామని 2025 సంవత్సరంలో 36 కేసులను నమోదు చేసి 230 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 99 మందిని అరెస్టు చేసి నియంత్రణలో విజయవంతం అయ్యామని తమకు సహకరించిన ప్రజలకు, పౌరులకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజులలో పోలీసు శాఖ ప్రజలకు పూర్తిస్థాయి భద్రత కల్పిస్తుందని నమ్మకంతో పనిచేస్తామని అన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డిఎస్పీలు ప్రసన్నకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సిఐలు వెంకటయ్య, నాగేశ్వరరావు, రాజశేఖర్, రాజు, శివశంకర్ ,బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి
## వ్యాసరచన పోటీలు

**మహాదేవపూర్, డిసెంబర్ 24,(నినాదం):** పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో తెలంగాణ డిగ్రీ కళాశాలల బిసి లెక్చరర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశ తొలి ఉపాధ్యాయులు సంఘసంస్కర్త సామాజికవేత్త రచయిత్రి మాత సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను పురస్కరించుకొని రాష్ట్రస్థాయి వ్యాసరసన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాతా సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర నేటి సమాజానికి అనువాయింపు తెలుగు ఇంగ్లీష్ భాషలలో జరుగుతుంది ఈనెల 28 హైదరాబాదులోసి ఎస్ బి ఐ యస్ అకాడమీ గాంధీనగర్ ఆర్టీసీ క్రాస్ లో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వ్యాసరచన పోటీలకు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలు (బాలికలు) మాత్రమే అర్హులని ఇందులో గెలుపొందిన వారికి మొదటి బహుమతి 50వేలు మెమెంటో రెండో బహుమతి 25వేలు మెమెంటో ప్రోత్సాహక బహుమతులుగా 5 గురు విద్యార్థులకు 5వేల రూపాయలు మెమెంటో అందిస్తున్నట్లు నిర్వాహకులు వి నందకుమార్. డాక్టర్ బాల శ్రీనివాస్ తెలిపారు. ఈ అవకాశాన్ని మహాదేవపూర్ మండలం నుండి అధిక సంఖ్యలో విద్యార్థినిలు వ్యాసరచన పోటీలో పాల్గొనాలని టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎండి అలీమ్ ఖాన్, టౌన్ అధ్యక్షుడు రాజశేఖర్ కోరారు.

# శాంతి భద్రతల్లో వనపర్తి పోలీసుల విజయం

### వార్షిక సమావేశంలో
### జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 24 (నినాదం)** శాంతి భద్రతలు పరిరక్షణలో వనపర్తి పోలీసులు విజయం సాధించారని, నేరాల నియంత్రణ, ప్రజల భద్రత మా ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ డి.సునీతా రెడ్డి అన్నారు.బుధవారం ఎస్పీ సునీతా రెడ్డి వార్షిక సమావేశం ద్వారా జిల్లా వార్షిక నివేదికను ప్రకటించారు. గత ఏడాది కన్న ప్రస్తుత సంవత్సరంలో నేరాల సంఖ్య ఘననీయంగా తగ్గిందని, ఇందులో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, మహిళలపై దాడులు, చైన్ స్నాచింగ్ లు నియంత్రించడంలో వనపర్తి జిల్లా పోలీసులు ముందున్నారని, రోడ్డు ప్రమాదాలకు సంబంధించి పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో ప్రమాదాలు గణనీయంగా తగ్గాయని ఎస్పీ తెలిపారు.2024 లో జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాలు 264, మరణాలు 149, క్షతగాత్రులు 305, 2025 లో రోడ్డు ప్రమాదాలు 256, మరణాలు 110, క్షతగాత్రులు 320, దొంగతనం కేసులు 2024 లో 264, 2025 లో 211, చోరీ నగదు 2024 లో రూ.3,64,74,642, 2025 లో రూ.1,22,08,230, రికవరీ 2024 లో రూ.1,58,71 870, 2025 రూ.63,48,830, చోరీల శాతం 2024 లో 43.51, 2025 లో 52.00 ఉందన్నారు. సైబర్ నేరాల కేసులు 2024 లో 64, 2025 లో 122, హత్యలు, హత్యాచారలు 2024 లో 14, 2025 లో 13, ఆత్మహత్యలు 2024 లో 106, 2025 లో 124, అత్యాచారాలు 2024 లో 10, 2025 లో 04, పేకాట కేసులు 2024 లో 29, 2025 లో 25, పట్టుబడిన నిందితలు 2024 లో 237, 2025 లో 170, రికవరీ డబ్బులు 2024 లో రూ.9,33,581, 2025 లో రూ.3,16,110 చేశామని వివరించారు. రేషన్ బియ్యం కేసులు 2024 లో 36, 2025 లో 27, ఈ కేసులో 2024 లో 54, 2025 లో 32 మంది అరెస్టయ్యారని తెలిపారు. 2024 లో 519 క్వింటాలు, 2025 లో 356 క్వింటాలు బియ్యాన్ని రికవరీ చేశామని తెలిపారు. డ్రంక్ %డ%డ్రైవ్ కేసులు 2024 లో 2485, 2025 లో 2681 కేసులు నమోదు చేశామన్నారు. 2024 లో ప్రజావాణి ఫిర్యాదులు 701 రాగా అందులో పరిష్కారం అయినవి 663, 2025 లో 460 ఫిర్యాదులు రాగా పరిష్కారం అయినవి 324 అని చెప్పారు. డయల్ 100 కు 2024 లో 16,888, 2025 లో 16,208 కాల్స్ వచ్చాయన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు అన్ని పోలిస్టేషన్లలో నేనేస్తం కార్యక్రమంలో భాగంగా ప్రజల సహకారంతో 2049 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. స్పీడ్ లేజర్ గన్ కేసులు 2024 లో 20094, జరిమాన విధించినవి రూ.2,07,95,490, 2025 లో 27760 కేసులు, జరిమాన రూ.2,86,83,700 విధించామన్నారు. పీడీ యాక్టు కేసులు 2024 లో 06, 2025 లో 04 నమోదు చేశామని అన్నారు.మహిళల రక్షణలో భాగంగా ఈవ్ టీజింగ్ నిరోధానికి ఏర్పాటు చేసిన షీటీం లు 95 అవగాహన సదస్సులు నిరిహించి15500 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని, 2024 లో 08, 2025 లో 06 కేసులు పెట్టామన్నారు. 2024 లో 60, 2025 లో 30 పెట్టి కేసులు, 2024 లో 180, 2025 లో 96 కౌన్సిలింగ్ నిర్వహించామని తెలిపారు.ఈ-చాలన్ కేసులు 2024 లో 74292, వీటిలో రూ.3,87,70,395, 2025 లో 107405 కేసులు, రూ.5,29,27,425 జరిమానా విధించామన్నారు. సెల్ పోన్ మిస్సింగ్ కేసులు 2024 లో 1350 నమోదు కాగా, 1180 రికవరీ చేశామని, 2025 లో 1640 కేసులు కాగా1546 రికవరీ చేశామన్నారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి జిల్లాలో 73 కేసులు నమోదు చేసి 113 మందిని అరెస్టు చేయడం జరిగిందని, జిల్లాలో పెట్టీ కేసులు 816 కేసులు నమోదు చేశామని, మైనర్ డ్రైవింగ్ చేసి వాహనాలు నడిపిన 1560 మంది పిల్లల తల్లిదండ్రులకు జరిమాన విధించి కౌన్సెలింగ్ నిరిహించడం జరిగిందని చెప్పారు. ఆపరేనన్ ముస్తాన్ -74 ఆపరేషన్ స్మైల్ -70 ద్వారా బాలకార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిరిహించి 144 మంది పిల్లలను బాలసధన్ కు పంపించామని అన్నారు. జిల్లాలో 10 పోలీసు కళాబృందాలు అవగాహన సదస్సులు నిర్వహించి మూడనమ్మకాలు, డయల్ 100, మద్యం సేవించి వాహనాలు నడపడం వలన జరుగే అనర్థాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు.వనపర్తి జిల్లా అంతట కార్డర్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు 03 నిర్వహించామని, జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందికి 2 సార్లు మెగామెడికల్ క్యాంపుల ద్వారా అన్ని రకాల పరీక్షలు చేయడం జరిగిందని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా 708 కేసులు పరిష్కరించబడ్డాయని వివరించారు. వనపర్తి జిల్లాను నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే మా ప్రధాన లక్ష్యమని, నేరాలను నియంత్రించడంలో పోలీసుల కఠిన చర్యలతో పాటు ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని, మహిళలు, వృద్ధులు, పిల్లలు, యువత ప్రతి ఒక్కరూ నిర్భయంగా జీవించే వాతావరణం కల్పించడమే మా బాధ్యతని గుర్తు చేశారు. ప్రజల సహకారంతోనే పోలీసుల విజయమని, అనుమానాస్పద ఘటనలను వెంటనే పోలీసులకు తెలియజేయాలని, చట్టానికి సహకరిస్తేనే సమాజం సురక్షితంగా ఉంటుందని ఎస్పీ అన్నారు. 2026 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి కలగాలని, స్నేహపూరిక పోలీసు విధానాన్ని అవలంబిస్తూ వనపర్తి జిల్లా పోలీసు బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పారదర్శకంగా పనిచేస్తూ ప్రజల ధన, మాన, ప్రాణాల రక్షణ కోసం అనుక్షణం పనిచేస్తామని జిల్లా పోలీసుశాఖ తరపున ఎస్పీ సునీతా రెడ్డి చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పత్రిక మీడియా ప్రతినిధులకు ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా విద్యకు పునాది వేసింది సావిత్రిబాయి పూలే

### సావిత్రిబాయిపూలే చేసిన త్యాగం తోనే మహిళలకు సాధికారత
### జిల్లా కేంద్రంలో సావిత్రి బాయి పూలే విగ్రహావిష్కరణలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం)** : దేశంలో మహిళా విద్యకు పునాది వేసింది సావిత్రిబాయి పూలే అని, ఆమె చేసిన త్యాగం తోనే మహిళలకు సాధికారత లభిస్తుందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని హనుమాన్ జంక్షన్ లో బీసీ సంక్షేమ సంఘంఏర్పాటు చేసిన సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ కార్యక్రమం పీసీసీ చీఫ్ ,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ జనవరి 3న రాష్ట్ర వ్యాప్తంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు అధికారికంగా నిర్వహిస్తామన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్పార్టీ ఇప్పటికే కట్టుబడిందని 42% బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతాం అన్నారు. బీసీరిజర్వేషన్ల బిల్లుల ఆమోదానికి బిజెపి అడ్డుకుంటుందని, బీసీ ప్రధాని ఉన్న బీసీబిల్లుకు న్యాయం జరగడం లేదన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలు 86% సర్పంచ్ లుగా గెలవడంబడుగుల లో వస్తున్న చైతన్యకి నిదర్శనం అన్నారు. జిల్లా నుండి బలమైన బీసీ నేతలుగాఎదిగిన డి శ్రీనివాస్, బాలా గౌడ్ ల వారసత్వాన్ని కాపాడుతామన్నారు. బీసీ సంక్షేమ విషయంలో, బీసీ రాజకీయ ప్రయోజనాలను కాపాడే విషయంలో ఎవరితో రాజీ పడేది లేదని రాహుల్ గాంధీ ఇచ్చిన ఎవరికి ఎంతో వారికంత వాటా నినాదం కాదు అదిఒక ఉద్యమం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి రాగానే దొరల గడి అయిన ప్రగతి భవన్ పేరు మార్చి మహాత్మ జ్యోతిబాపూలే గాపేరు పెట్టారని గుర్తు చేశారు. రాష్ట్రంలో మొదటిసారి బీసీ కుల గణ చేసి బీసీ జనాభా 56 శాతం ఉందని అధికారికంగావెల్లడించారు అన్నారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ జనరల్ స్థానంలో కూడా బీసీలు సర్పంచులుగా అధిక శాతంలో గెలిచారన్నారు .మైనారిటీలుబీసీలు ఐక్యమత్యంతో ఉండి రాజకీయంగా ఎదగాలని షబ్బీర్ ఆలీ అన్నారు. వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో కూడా బీసీలు ఎక్కువగా పోటీ చేసి అధిక సంఖ్యలో ఎంపీటీసీ, జెడ్పీటీసీలుగా రాణించాలి. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ బీసీల పట్ల బిజెపి ఎప్పుడు సానుకూలంగా ఉంటుందని ఈరోజు దేశ ప్రధాని ఒక బీసీ బిడ్డని అని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీలో తీర్మానం చేస్తే బిజెపి మద్దతు పలికిందని గుర్తు చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే చరిత్ర భవిష్యత్ తరాలకు అందించాలంటే పాఠ్యపుస్తకాల్లో ఆమె జీవిత చరిత్రచేర్చాలని కోరారు. సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాలు రాష్ట్ర అధికారిక పండుగ గా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్సి ఆకుల లలిత, నుడా చైర్మన్ కేశవ వేణు,డిసిసి అధ్యక్షులు నగేష్రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, వ్యవసాయ కమిషన్ మెంబర్, గడుగు గంగాధర్, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు నరాల సుధాకర్ ఆకులప్రసాద్ దర్శనం దేవేందర్ కరిపె రవీందర్, బీసీటీయూ జిల్లా అధ్యక్షులు మాడ వేడి వినోద్ కుమార్, శ్రీలత, బగ్గలి అజయ్, కోడూరు స్వామి, పొదిలి శోభ, సాయి బసవ, గోపాలకృష?, రమణ స్వామి, దాదాపు 30 బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టివిఆర్ విద్యాసంస్థలలో ఘనంగా కిసాన్ దివాస్, సెమీ క్రిస్మస్ వేడుకలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం)** : టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ వంశీకృష? రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు, కిసాన్ దివాస్ ఘనంగా నిర్వహించారు. సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్ ఆర్ నాయక్ నగర్ వేడుకలకు "రేవ్. ఢీకన్ మనోజ్ , టి వి ఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు ముఖ్యఅతిథిగా " జీవన్ ప్రకాష్" లు ముఖ్య అతిథులుగా విచ్చేసి జీసస్ జన్మ రహస్యం జీసస్ దేవుడిగా ప్రజా శ్రేయస్సు, ప్రజాకాంక్ష, ప్రేమ అభిమానాలు బైబిల్ లోని వీటన్నింటిని గురించి తెలిపారు. శాంటా క్లాస్ వేషధారణతో చిన్నారులకు చాక్లెట్లు ఇస్తూ ఆకట్టుకున్నారు. చిన్నారి విద్యార్థులను ఆకట్టుకుంది జీసస్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సెమీ క్రిస్మస్ ను పండగలా జరుపుకున్నారు. అనంతరం "చౌదరి చరణ్ సింగ్" జన్మదిన సందర్భంగా 2001 నుండి జాతీయ రైతు దినోత్సవం గా జరుపుకుంటున్నాం. ప్రస్తుతం వ్యవసాయం పూర్తిగా తగ్గిపోయి కల్తీ పాలు, కల్తీ బియ్యం, కల్తీ కూరగాయలు మార్కెట్లోకి వచ్చి అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నాం. ఆనాటి రైతు కష్టాన్ని కలలో కట్టినట్లుగా చిన్నారులు నృత్య నాటిక ద్వారా తెలిపారు. టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లలో దేశభక్తిని, భారతీయత భావాన్ని సర్వమత సమ్మేళనం, సమూహం మన భారతదేశం అని తెలియజేయడంలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం విద్యార్థులను చైతన్యవంతులు చేయడం మా టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రత్యేకత అని వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. టి వి ఆర్ గ్రూప్ స్కూల్స్ చైర్మన్ కోటి రెడ్డి, గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కొరస్పాండెంట్ అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్, దీప్తి రెడ్డి, డైరెక్టర్ లక్ష్మీ పూరి?మ, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు క్రిస్టమస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.



# గ్రామాలలో బిజెపి పై నమ్మకం పెరిగింది

### కేంద్ర నిధులతో గ్రామాలను అభివృద్ధి చేస్తాం.. ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**చేవెళ్ల, డిసెంబరు 24 (నినాదం):** గ్రామాల్లో బీజేపీపై రోజు రోజుకు నమ్మకం పెరుగుతుందన్నారు.ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా నూతన పాలక వర్గం పని చేయాలని చేవెళ్ల ఎంపి. కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ బలపర్చిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని కేజీఆర్ గార్డెన్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు పట్టణ కేంద్రంలో భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ. మాట్లాడుతూ...రానున్నా ఎంపీటీసీ, మున్సిపాల్ ఎన్నికల్లో సైతం బీజేపీ అభ్యర్థులు అత్యదికంగా గెలుపొందే విధంగా ప్రతి కార్యకర్త ముందునుంచే పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏర్పాడిన గుంతలను పూడ్చివేసేందుకు నెలరోజుల్లో డాంబర్ మిషన్లు పంపించి గుంతలను పూడ్చివేసే భాద్యత సర్పంచ్లకు అప్పగించనున్నాట్లు చెప్పారు. ఇది వరకు ఉన్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్చడమే కాకుండా జీ రామ్ జీ అని పేరుపెట్టి నూతన చట్టం కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ నూతన చట్టంతో 125 రోజుల పనిదినాలను పెంచడం జరిగిందన్నారు. గ్రామాలోని ఉపాది కూలీలు పద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి కార్యకర్త ముందునుంచే పని చేయాలని సూచించారు. గ్రామాల్లో ఏర్పాడిన గుంతలను పూడ్చివేసేందుకు నెలరోజుల్లో డాంబర్ మిషన్లు పంపించి గుంతలను పూడ్చివేసే భాద్యత సర్పంచ్లకు అప్పగించనున్నాట్లు చెప్పారు. ఇది వరకు ఉన్న మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామి పథకం పేరు మార్చడమే కాకుండా జీ రామ్ జీ అని పేరుపెట్టి నూతన చట్టం కేంద్రం ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ నూతన చట్టంతో 125 రోజుల పనిదినాలను పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో ఎన్నడు లేనివిధంగా చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని 200 సీసీ రోడ్లను తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామాల అభివృద్ధికి కేం ద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. కేంద్రం అందిస్తున్న పథకాలను రాష్ట్రం తామే ఇచ్చినట్లు దుష్టప్రచారం చేస్తుందని ఆరోపించారు. అంతకు ముందు చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..చేవెళ్ల నియోజకవర్గంలో పెద్ద మె త్తంలో బీజేపీ బలపర్చిన అభ్యర్థులు గెలిచారని చెప్పారు. నూతన సర్పంచ్లు ధర్మం కోసం నవ సమాజ నిర్మాణం కోసం పని చేయాలని సూచించారు. బీజేపీ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ మరింతగా విజయ ఢంకా మోగించాలని పిలుపునిచారు. అనతరం ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పలువురు బీజేపీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రభాకర్రెడ్డి, మల్లారెడ్డి, రాములు, కంజర్ల ప్రకాశ్, చేవెళ్ల మున్సిపాల్ అధ్యక్షుడు అనంతరెడ్డి, జిల్లా నాయకులు మల్లారి డాక్టర్ వైరెడ్డి, శంకర్రెడ్డి, వెంకట్రెడ్డి, మాణిక్యరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, చంద్రకాంత్, వాసుదేవన్నా, శేఖరౌడ్, ఆంజనేయులుగౌడ్, దయాకర్, రాంచంద్రయ్య, నియోజకవర్గంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఖఇ

# సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం హెూం జెండా వద్ద ఉన్న సిరి ఫీచర్ కిడ్స్ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులతో క్రిస్మస్ తాతయ్య వేషధారణతో పాటు క్రీస్తు జననం వంటి ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థుల వేషధారణ తో పాటు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చిన్నారుల నృత్య ప్రదర్శనలు సాంస్కృతిక వేడుకలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రాజమణి కృషా?రెడ్డి, చైర్మన్ కృషా?రెడ్డిలు మాట్లాడుతూ సిరి ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో చదువుతున్న అన్ని మతాల విద్యార్థులను వారి వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలను నేర్పుతూ క్రమశిక్షణను ప్రత్యేక శిక్షణగా పాఠ్యాంశంగా అలవర్చుతున్నామని పేర్కొన్నారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ చదువులో వెనుకబడ్డ వారిని ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉన్నతులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రాథమిక స్థాయి చిన్నారులకు మానసిక ఒత్తిడి లేకుండా ఆటపాటలతో విద్యను అందిస్తున్నామని వివరించారు. తమ పాఠశాల లోని విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించేలా ప్రోత్సహిస్తూ అన్ని పోటీ పరీక్షలలో పాల్గొని విజేతలుగా నిలుచుటకు కావలసిన ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరికలు

### రుద్రారం గ్రామ,బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



**చేవెళ్ళ డిసెంబర్ 24(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరుతున్నారని చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు. బుధవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో పురాతనమైన శ్రీ శ్రీ సంగమేశ్వర ఆలయా పునర్నిర్మాణ దేవాలయం కి శంకుస్థాపన చేసిన, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్ల నరసింహ రెడ్డి భీమ్ భరత్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన చేశారు. అనంతర రుద్రారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గుర్రాల విషు?వర్ధన్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ స్వర?లత సతీష్ కుమార్ బిఆర్ఎస్ విలేజ్ యూత్ ప్రెసిడెంట్ కావాలి రమేష్ ముదిరాజ్ గ్రామ నాయకులు 100 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు భీమ్ భరత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడచైర్మన్ చల్ల నరసింహ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు జరుగుతున్న అభివృద్ధి చూసి ఆకర్షితులవుతున్నారు. పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచిస్తూ పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీకి అండగా ఉన్న కార్యకర్తలు కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. పార్టీలోకి వస్తున్న నాయకులు ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీ పి సి సి కార్యదర్శులు రామ్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష, టీ పి సి సి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ అశ్వాక్ అలీ జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్ చేవెళ్ళ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బాల కృష? రెడ్డి మండల నూతన పాలక వర్గం సర్పంచ్ లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ రెడ్డి, మద్దూరు మల్లేష్ సహా జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు...


# శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి మహాయాగంలో మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 24 (నినాదం) :** విశ్వ కళ్యాణం కోసం శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి మహాయాగం విశ్వక్సేన గోశాల సేవార్తి రామాచార్యులు ఆధ్వర్యంలో బుధవారం మాజీ కౌన్సిలర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు నందిమల్ల శారద తన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీ శ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగం నిర్వహించారు. సిద్ధాంతి రామాచార్యులు ఈ యాగం విష్టత తెలిపి భక్తులకు తమ అమూల్యమైన ప్రవచనాలు తెలిపారు.శ్రీశ్రీ మహాలక్ష్మి ధన్వంతరి యాగం చాలా విశిష్టమైందని, ఈ యాగం ఆచరించిన వారితో పాటు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని సిద్ధాంతి ప్రముఖ పండితులు రామాచార్యులు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, రామకృష? తదితరులు ఉన్నారు.

# కానిస్టేబుల్ కమలాకర్ కుటుంబానికి అండగా మిత్రులు

### 2,67,000 రూ. కుటుంబానికి ఆర్థిక భరోసా



**కోదాడ డిసెంబర్ 24 (నినాదం) :** కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన 2009 బ్యాచ్ పీసీ శీలం కమలాకర్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన విషయం అందరినీ కలచివేసింది. తమతో కలిసి సేవలందించిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవాలన్న ఉద్దేశంతో 2009 బ్యాచ్‌మేట్స్ ముందుకు వచ్చారు.ఈ క్రమంలో 2009 బ్యాచ్ మిత్రులు స్వఛరేదంగా విరాళాలు సేకరించి మొత్తం రూ. 2,67,000/- (రెండు లక్షల అరవై ఏడు వేల రూపాయలు)ను కమలాకర్ కుటుంబానికి ఆర్థిక భరోసాగా అందజేశారు. బుధవారం కమలాకర్ నివాసంలో ఆయన కుటుంబ సభ్యులను కలిసి ఈ మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా బ్యాచ్‌మేట్స్ మాట్లాడుతూ%ా% విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన కమలాకర్ సేవలు ఎప్పటికీ మరిచిపోలేమని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సహాయం కుటుంబానికి కొంతైనా ధైర్యాన్ని ఇచ్చిందని స్థానికులు తెలిపారు.స్నేహం, సేవాభావం అంటే ఏమిటో చాటిచెప్పిన 2009 బ్యాచ్‌మేట్స్ చర్యను గ్రామస్తులు, సహచరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ జై శ్రీకాంత్, టి నరేష్, కే సైదులు, శేష దుర్గాప్రసాద్, జోసఫ్ మధుకర్, రవి ,షేక్ జానిమియా తదితరులు పాల్గొన్నారు

# ప్రేమ, దయకు ప్రతిరూపం ఏసుక్రీస్తు

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి ప్రతినిధి, (నినాదం) :** ఏసుక్రీస్తు ప్రేమ, దయకు ప్రతిరూపం, ఆయన బోధనలు శాంతి, ఐక్యతను చాటుతాయని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం చందానగర్ డివిజన్ పరిధిలోని వేమన కాలనీలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీక్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాస్టర్లతో కలిసి క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో సెమీ క్రిస్టమస్ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, మీ అందరి మధ్యలో కేక్ కట్ చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణలతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేసారు. క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, చాలా పవిత్రమైన పండుగ అని, పండుగను చక్కటి వాతావరణంలో శాంతి యుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా, సంతోషకరంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి పాస్టర్లు, క్రైస్తవ సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ మల్లికార్జున గౌడ్‌కు నివాళులు అర్పించిన జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** మాజీ కేంద్ర మంత్రివర్యులు, ఉమ్మడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు,1969 తెలంగాణ ఉద్యమ నాయకులు డాక్టర్ మల్లికార్జున్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం నల్లగండ్ల గ్రామంలోని వారి (బాబాయ్)సమాధి వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ మల్లికార్జున గౌడ్ పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ం

# ఎస్ఎల్‌కె పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి డిసెంబర్ 24 ( నినాదం) :** సూర్యాపేట పట్టణంలోని ఎస్ ఎల్ కే టాలెంట్ పాఠశాలలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ త్యాగరాజు మాట్లాడుతూ క్రీస్తు జీవితం ప్రపంచ మానవాళికి ఆదర్శప్రాయమని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేశారు. విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులకు సన్మానం



**మంథని టౌన్ డిసెంబర్ 24 (నినాదం):** పీఏసీఎస్ పాలకవర్గాన్ని ప్రభుత్వం రద్దు చేసిన క్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సింగిల్ విండో వైస్ చైర్మన్ బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు దేవల్ల విజయకుమార్, మాచిడి రాజు గౌడ్, ఆకుల రాజబాబులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సన్మానించారు. బుధవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులను ఆయన అభినిందించి శాలువాతో సత్కరించారు.రైతులకు మేలు చేసే కార్యక్రమాల్లో బాగ స్వాములుగా విజయ వంతం చేసినందుకు వారిని ఆయన అభినందించారు.

# వికాస్ హై స్కూల్‌లో మార్షల్ ఆర్ట్స్ బెల్టులు, ప్రశంస పత్రాల అందజేత



**కరీంనగర్, డిసెంబర్ 24(నినాదం) :** ఓకినావ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో వికాస్ హై స్కూల్ లో నిర్వహించిన కరాటే బెల్టు ప్రశంసా పత్రాల అందజేత కార్యక్రమంలో కోత్తపల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్, కరాటే ఎక్సామినర్ కె వసంతకుమార్ పాల్గొన్నారు. వికాస్ స్కూల్ ప్రిన్సిపాల్ రాచమల్ల శారద శ్రీనివాస్ పాల్గొనగా, కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల బెల్టులు అందుకున్నారు, పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా ఉచిత కరాటే శిక్షణ ఇప్పించడం పట్ల ఎస్సై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# మదర్స్ ల్యాప్ హైస్కూల్లో గణిత అవధానం



**వనపర్తి ప్రతినిధి'డిసెంబర్ 24 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో బుధవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కళ్లకు గంతలతో గణిత అవధానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అనంతప్ప యాదవ్ పాల్గొన్నారు. విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించే పలు మెలకువలను ఆయన వివరించారు. మెమరీ శతావదానంలో భాగంగా 1 నుంచి 100 వరకు అంకెలను వివిధ పేర్లతో అనుసంధానించి కళ్లకు గంతలు కట్టుకొని ఆరోహణ, అవరోహణ క్రమాల్లో అంకెలను వివరించి విద్యార్థులను ఆకట్టుకున్నారు. అలాగే ఆయన కూడిక విధానంతో గణితాన్ని సులభంగా నేర్చుకునే పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ ముబీన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు

## పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ఏసుక్రీస్తు శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణలతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించారని, ఆయన తన ప్రాణాన్ని త్యాగం చేసి, పాపులపై దయ చూపారని, ప్రజలకు సేవ చేయమని, ప్రేమతో జీవించమని పిలుపునిచ్చారని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం శాంతి, నీతి, ప్రేమ, దయ కరుణలతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవ సోదర సోదరీమణులందరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిదంగా పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, చాలా పవిత్రమైన పండుగ అని తెలిపారు. పండుగను చక్కటి వాతావరణంలో శాంతియుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా జరుపుకోవాలన్నారు. అదేవిదంగా క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకోవడానికి చర్చిల వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణంలో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల ఏర్పాట్లను చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని మతాల వారి పండగలకు ప్రాధాన్యతనిస్తూ సోదరభావంతో ఐక్యమత్యానికి ప్రతీకగా ముందుకు వెళ్తున్నారని అన్నారు.

# కొత్త జీ.ఓను సవరించకపోతే ఉద్యమమే..

**రెండు కార్డుల పద్ధతికి స్వస్తి పలకాలి**

**టియుడబ్ల్యూజే నేత తగరపు శంకర్**



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం):** జర్నలిస్టుల కొత్త అక్రిడియేషన్ల జారీ కోసం ఇటీవలరాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో నెంబర్ 252 ను సవరించాలని లేనిపక్షంలో ఉద్యమం చేపడతామని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ (-143, ఐజేయు) యూనియన్ రాష్ట్ర నేత తగరపు శంకర్ తెలిపారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీవో రూపకల్పన చేసినట్లు కనిపిస్తోందన్నారు. రాష్ట్ర సాధనలో భాగస్వాములైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో... పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని శంకర్ గుర్తు చేశారు. రెండేళ్లు ఆలస్యం చేసి తెచ్చిన కొత్త నిబంధనతో రాష్ట్రంలో సుమారుగా పదివేల అక్రిడేషన్లకు కోత పెట్టే విధంగా కుట్రలు జరుగుతున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను వేరు చేయడం సరికాదన్నారు. అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించొద్దని, అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు కలిగే విధంగా నిర?యాలు ఉండాలన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజక వర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం, మీడియా అకాడమీ ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లు అందేలా నూతన జీఓను సవరించాలని శంకర్ డిమాండ్ చేశారు. జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యూనియన్ పార్కింగ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 27 న కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టానన్నట్లు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల ప్రాథమిక హక్కుకు సంబంధించిన విషయంలో కొత్త జీవోతో జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరూ కూడా వ్యతిరేకించాలన్నారు. కొత్త జీవో సవరించే విషయంలో ఆలస్యం జరిగినట్లయితే తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# కరుణ, ప్రేమల కలయిక క్రిస్మస్

## క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలి

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 24 (నినాదం) :** లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినోత్సవమైన క్రిస్మస్ పర్వదినాన్ని జిల్లా ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకాంక్షించారు. గురువారం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని జిల్లాలోని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు క్రిస్మస్‌ను ఎంతో పవిత్రమైన పండుగగా భావిస్తారని, యేసు ప్రభువు బోధించిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు. ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు నింపాలని ఆయన ఆశించారు. క్రిస్మస్ వేడుకలను క్రైస్తవ సోదరులు కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఖానాపురంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



**కోదాడ/అనంతగిరి (నినాదం):** మానవులు చేసిన పాపాలను క్షమించటానికి భూమి మీద అవతరించిన శకపురుషుడు ఏసుక్రీస్తు అని ఖానాపురం గ్రామ సర్పంచ్ కంటూ లాజర్ అన్నారు. గ్రామంలోని సోమపంగు రవి స్వగృహంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ యేసు రాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు... అనంతరం సర్పంచ్ లాజరు మాట్లాడుతూ... క్రైస్తవ సోదరులకు తప్పనిసరిగా అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు... సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు గింజుపల్లి రఘు, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఉయ్యాల వీరయ్య గౌడ్, జర్నలిస్టు నరేష్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు..

# క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



**కల్వకుర్తి, డిసెంబర్ 24 (నినాదం) :** క్రైస్తవ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని, బుధవారం కల్వకుర్తి పట్టణంలోని కేబీఎన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ప్రేమ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి ఎంబి వర్కంటిన్ మెమోరియల్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని క్రైస్తవుల సంక్షేమ పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఏసుక్రీస్తు శాంతి స్వరూపుడని, కరుణామయుడని కొనియాడారు. ఆయనను ఆదర్శంగా తీసుకొని.. ఆయన మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం క్రిస్మస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు ఏసు ప్రభును కీర్తిస్తూ ప్రార్థనలు చేశారు. చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రమాకాంత్ రెడ్డి, తహసీల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్, నిర్వాహకులు స్టీవెన్ సన్, జోహన్న విల్సన్, రవి ,నందు, పాస్టర్స్ జేబీ రాజు, జాన్ రామస్వామి, ప్రసాద్, తిమోతి, జయరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతోనే తాత్కాలిక షెడ్ల ఏర్పాటు



**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం):** గోదావరిఖని చౌరస్తాలోని సింగరేణి బ్యారెక్స్ తొలగింపు సమయంలో ఉపాధి సమస్యలు తలెత్తుతాయనే నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌కూర్ చొరవతో తాత్కాలిక షెడ్లు ఏర్పాటయ్యాయని గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిరు వ్యాపారులు తెలిపారు. ఈ మేరకు ఆర్ వన్ జీఎంతో కలిసి వినతి పత్రం ఇచ్చిన తర్వాత ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు వేసుకోవడానికి అనుమతి లభించినట్లు వెల్లడించారు.అలాగే చౌరస్తాలో మరోవైపు తొలగించిన దుకాణాల వ్యాపారులకు కూడా తాత్కాలిక షెడ్ సదుపాయం కల్పించేందుకు ఎమ్మెల్యే సహకరించారని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో ఉపాధి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.నూతన షాపుల నిర్మాణం పూర్తయిన తర్వాత అద్దె గద్దులు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వ్యాపారులు పేర్కొంటూ, ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, మణెమ్మ, శ్రీనివాసరావు, తార, ఫారుక్, స్వామి, గూడూరి శ్యాంసుందర్, తార, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డిపాజిట్లు తిరిగి పొందేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి




**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్24 (నినాదం):** పదేళ్లుగా క్లెయిమ్ చేయ కుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజిట్ల డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ కల్పించిన అవకాశాన్ని ప్రజలందరికి తెలియజేసి సద్వినియోగ పరుచుకునేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో 'మీ డబ్బు మీ హక్కు' శిబిరాన్ని నిర్వహించగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,ఆర్బిఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్యతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ పదేళ్లుగా క్లెయిమ్ చేయకుండా ఉండి పోయిన బ్యాంకు డిపాజి ట్లు, బీమా, మ్యూచువల్ ఫండ్, స్టాక్ మార్కెట్ షేర్ తదితర డబ్బులు తిరిగి పొందేందుకు ఆర్బిఐ ఖాతాదారులకు అవకాశం కల్పించిందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత బ్యాంకులను సంప్రదించి కేవైసీ చేయించు కోవడం ద్వారా వడ్డీతో సహా అట్టి క్లైమ్ చేయని డబ్బులను పొందవచ్చని చెప్పారు. వనపర్తి జిల్లాలో 1.21 లక్షల క్లైమ్ చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ రూ.19 కోట్లు ఉందని చెప్పారు.అదేవిధంగా ప్రభుత్వ శాఖలకు సంబంధించి 290 క్లైమ్ చేయని ఖాతాలు ఉండగా వాటి విలువ సుమారు రూ.మూడు కోట్ల వరకు ఉందని చెప్పారు. కాబట్టి సంబంధిత శాఖల అధికారులు, లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో తమ విభాగాలకు సంబంధించి ఏ బ్యాంకులో ఖాతాలు క్లైమ్ చేయకుండా ఉన్నాయో చూసుకొని వాటిని ఆక్టివేట్ చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా ఎవరైనా తాము క్లైమ్ చేయని ఖాతాలు కలిగి ఉన్నట్లయితే ఆర్.బి.ఐ కల్పించిన అవకాశం మేరకు జనవరి వరకు తమ తమ బ్యాంకుల్లో సంప్రదించి క్లైమ్ చేసుకోవచ్చని చెప్పారు. బ్యాంకర్లు కూడా ఈ విషయంపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి క్లైమ్ చేయని ఖాతాలోని ఆక్టివేట్ చేసుకునే విధంగా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా వివిధ బ్యాంకర్లు కలెక్టర్ సమక్షంలో క్లైమ్ చేయని ఖాతాల సరైన హక్కుదారులకు పత్రాలు అందజేశారు. అనంతరం కలెక్టర్ స్టాల్స్ ను సందర్శించి బ్యాంకర్లకు క్లెయిమ్ చేయని ఖాతాల విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచనలు చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఆశీష్ రంజన్, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ కృష?మూర్తి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సి.శ్రీనివాస్, డిసిసిబి చీఫ్ మేనేజర్ భూపాల్ రెడ్డి, వనపర్తి లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం 25
డిసెంబర్ 2025


## నిర్మల్ నుండి పండరీపూర్ పుణ్యక్షేత్రం వరకు ప్రత్యేక బస్ సర్వీస్, డిపో మేనేజర్ పండరి



**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 24.(నినాదం):**
నిర్మల్ నుండి పండరిపూర్ వెళ్లిన బస్సు..ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి గురుద్వార, పండరిపూర్,తుల్జాభావని ప్రత్యేక బస్సు వెళ్తున్నట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ బస్సు నిర్మల్ నుండి మధ్యాహ్నం ఒంటి గం!!కు బయలుదేరి నాందేడ్ లోని గురుద్వర్ చేరుకొని, అటుపిమ్మట తెల్లవారి జామున పండరిపూర్ కు చేరుకుంటుంది.అక్కడ విట్టలేష్వరుని దర్శించుకొని అదేరోజు తుల్జభవాని అమ్మవారిని దర్శించుకొని సాయంత్రం బయలుదేరి మరుసటి రోజు ఉ!! నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు.రెండు రోజుల యాత్ర అని తెలిపారు.అదే విధంగా జనవరి ఒకటి తేదీ రోజు నిర్మల్ నుండి శబరిమల ఆరు రోజుల ప్రయాణం పెట్టినట్లు అయ్యప్ప భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని ఆన్లైన్ లో కాని నిర్మల్ బస్టాండ్ లో గాని టికెట్లు బుక్ చేసుకోవాలని డిపోమేనేజర్ సూచించారు.

## నకిలీ ఆసిస్మెంట్‌లను అరికట్టాలి

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 24.(నినాదం):**

నిర్మల్ : నిర్మల్ పట్టణంలో రోజురోజుకు అక్రమ అసిస్మెంట్ లు పెరుగుతున్నాయని జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్మల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఇసాక్ అలీ అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ పట్టణ నడి బొడ్డున ఉన్న ఎన్టిఆర్ మినీ స్టేడియంలో ఇటీవల ఓ అసిస్మెంట్ జరిగింది. ఈ వ్యవహారంలో పెద్దల హస్తం, ప్రమేయం లేనిదే అసిస్మెంట్ జరగదని పేర్కొన్నారు. దానికి సంబందించిన ఆధారాలను రాష్ట్ర స్థాయి పై అధికారులకు పంపామని తెలిపారు. ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు, నాయకుల పై విజిలెన్స్ విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధికారులు తమ పని పట్ల నైతికత చూపి అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలనీ హితువు పలికారు.

## అలరించిన వైజ్ఞానిక ప్రదర్శన



**చెన్నూర్ డిసెంబర్ 24(నినాదం):** చెన్నూర్ పట్టణంలోని చిన్నమున్ని పాఠశాలలో సోమవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అలరించింది. గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన ప్రయోగాలు ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పర్యావరణ పరిరక్షణ, నిత్యజీవితంలో సైన్స్ వినియోగం, ఆధునిక పరికరాల ఉపయోగం గురించి విద్యార్థులు వివరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందే మార్గాలను ప్రదర్శన లతో వివరించారు. పరిశీలకులుగా సైన్స్ స్కూల్ అసిస్టెంట్లు కె.శ్రీమూర్తి, పొలాస సత్యనారాయణలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జలాల్ అహ్మద్, వైస్ ప్రిన్సిపాల్ నూరొద్దిన్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూతన బోర్ మోటార్ ప్రారంభం



**వెల్గటూర్,డిసెంబర్24(నినాదం న్యూస్):**
మండల కేంద్రం లోని ఎస్సీ కాలనీ పదవ వార్డులో రానున్న వేసవి కాలం ద ృశ్య కాలనీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు నూతన బోర్ మోటార్ ను సర్పంచ్ బండమీది కవిత గోపి ప్రారంభించారు.వచ్చే వేసవి కాలంలో ప్రజలు తాగు నీటికి ఇబ్బందులు పడకూడదని బోర్ మోటార్ ను ప్రారంభించినట్టు ఇటీవలే నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బండమీది కవిత గోపి తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్ రావు,పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్,వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డీ,బందెల నర్సయ్య,రంగు సుజాత,ఎర్రోళ్ల దీపక్ కుమార్,కస్తూరి సుమలత,ద్యావనపెల్లి శిరీష,ఎనగందుల నరేష్,ఎస్సి కాలనీ వాసూలు పాల్గొన్నారు.

## జిల్లాలో క్రిస్మస్ సందడి.. ముస్తాబైన మందిరాలు


**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత నెల రోజులుగా క్రిస్మస్ సందడి నెలకొంది. క్రైస్తవులు క్రీస్తు జన్మదినం పురస్కరించుకొని వివిధ గ్రామాలలో ఇంటింటికి క్రీస్తు సందేశం అందించారు. గురువారం క్రిస్మస్ వేడుకలు నిర్వహించేందుకు క్రైస్తవులు సిద్ధమయ్యారు. గురువారం ఆయా గ్రామాల చర్చిలలో బైబిల్ సూక్తుల పఠనం, సామూహిక ఆరాధనలు, ప్రార్థనలు చేస్తారు. జిల్లాలోని వివిధ చర్చిలను విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఇప్పటికే ముందస్తుగా క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కాగా బుధవారం అర్ధరాత్రి క్యాథలికులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఇతర సంఘాల క్రైస్తవ సోదరులు గురువారం చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు.



**విజయనగరం చర్చి ప్రత్యేకత**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని విజయనగరం పునీత అన్నమ్మ పేరుతో ఉన్న క్యాథలిక్ చర్చి 1964లో నిర్మించారు. దీనికి 61 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ గ్రామంలో 120 కుటుంబాలు ఉండగా వందశాతం క్రైస్తవులే ఉన్నారు. గ్రామస్థులు, క్యాథలిక్ మత గురువుల చొరవతో ఇక్కడ 1963లో ప్రాథమిక పాఠశాల, ఒక డిస్పెన్సరీ ఏర్పాటు చేసి దాదాపు 10 గ్రామాలకు విద్య. వైద్య సదుపాయాలు అందిస్తున్నారు. గ్రామంలోని క్రైస్తవులకు ఉదయం, సాయంత్రం చర్చికి వెళ్లే ఆనవాయితీ ఉంది. క్రిస్మస్ పండగను గ్రామంలో ఎంతో ఆడంబరంగా నిర్వహిస్తారు. ఇప్పటికే చర్చికి రంగులు వేసి విద్యుద్దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. చర్చికి ఇరు ప్రక్కల ఏసుక్రీస్తు, మేరీమాత జీవిత చరిత్రకు సంబంధించిన శిలాఫలకాలను అమర్చారు. క్రీస్తు జననం సందరరేగా చర్చిలో బుధవారం అర్ధరాత్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ప్రార్థన అనంతరం క్రిస్మస్ కేకు పంచిపెడతారు. యేసుక్రీస్తు జన్మించిన పశు వుల పాకను చర్చతో సహా గ్రామంలోని అన్నీ ఇళ్లలో ఏర్పాటు చేస్తారు. భక్తిగీతాలతో ఇల్లిళ్లు తిరుగుతూ బాల ఏసు ప్రతీమను ఆయా ఇళ్లలోని పశువుల కొట్టాలలో ప్రదర్శిస్తారు. క్రిస్మస్ వేడుకలతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంటుంది. ఉద్యోగ రిత్యా ఇతర ప్రాంతాలలో పని చేస్తున్న వారు సైతం తమ సొంత గ్రామానికి వచ్చి తల్లిదండ్రులతో పాటు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం ఆ గ్రామ ప్రత్యేకత.

## తెలంగాణ ట్రాన్స్కో యూనియన్ వైస్ చైర్మన్ గా ఊట్ల ప్రభుదాస్..

### శుభాకాంక్షలు తెలిపిన ట్రాన్స్కో ఉద్యోగులు



జమ్మికుంట,డిసెంబర్ 24 (నినాదం):
వీణవంక మండలం ఎల్బాక గ్రామానికి చెందిన ఊట్ల ప్రభుదాస్ రామగుండం ట్రాన్స్కో లో విధులు నిర్వహిస్తూ, ఆర్టిజెన్స్ ఉద్యోగుల కోసం, రాష్ట్ర, జిల్లా పరిధిలో ట్రాన్స్కో ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడిన ఓట్ల ప్రభుదాస్ ను తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్కో 15 35 యూనియన్ గుర్తించి, రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించింది. అనంతరం ఊట్ల ప్రభుదాస్ మాట్లాడుతూ.. తెలంగాణ ట్రాన్స్కో 15 35 యూనియన్ వైస్ చైర్మన్ గా రాష్ట్ర కమిటీ నన్ను ఎంపిక చేయడం జరిగిందని, గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు వజీర్, రాష్ట్ర తెలంగాణ ట్రాన్స్కో నాయకులు కల్లపు శ్రీనివాస్ రెడ్డి, చందర్ సింగ్ రాష్ట్ర టీవీ జేఏసీ 15 35 అధ్యక్షులు నన్ను ఎంపిక చేసినందుకు వీరికి క ృతజ్ఞతలు తెలియజేస్తూ యూనియన్ బలోపేతానికి,నా వంతు క ృషి చేస్తానని కార్మికుల సమస్యలపై పోరాటం ఆర్టిజన్స్ కన్వర్షన్ ఏపీఎస్పీ రూల్స్, ఇతర డిమాండ్స్ కోసం టీవీ ఈ ఏ జేఏసీ నాయకత్వంలో అందరం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తానన్నారు.

## పిఎస్‌హెచ్‌ఎంల నూతన కార్యవర్గం ఏర్పాటు

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 24.(నినాదం):**
నిర్మల్ జిల్లా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల జిల్లా నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలో జిల్లా కమిటీ సమావేశం నిర్వహించి సంఘ సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ప్రకటించారు గౌరవ అధ్యక్షులుగా దస్తురాబాద్ కు చెందిన కోట వేణు జిల్లా అధ్యక్షులుగా ఖానాపూర్ కు చెందిన కే ప్రవీణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా ముధోల్ చెందిన ఎస్ దేవేందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా లక్ష్మణ చందాకు చెందిన ఎం భూమన్న మహిళా ఉపాధ్యక్షులుగా ఫోన్ కు చెందిన పి త్రివేణి కార్యదర్శులుగా సారంగపూర్ కు చెందిన జి భూమేష్ మహిళా కార్యదర్శిగా నిర్మల్ రూలర్ కు చెందిన బి జలజ కోశాధికారిగా పెంబికి చెందిన జై లింగన్న మీడియా ఇన్చార్జిగా సోన్ కు చెందిన రమేష్ బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సంఘ సభ్యులు తెలిపారు. ఈ కార్యవర్గం రెండేళ్ల పాటు పనిచేస్తుందని అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు కొత్తగా ఎన్నికైన



కార్యవర్గానికి జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో సన్మానం అభినందనలు తెలిపారు

## బాలలలో దేశభక్తి నైతిక విలువలను పెంపొందించాలి

**కాగజ్ నగర్.డిసెంబర్ 24 (నినాదం):**
బాలలలో సత్యం ధర్మం పట్ల నిబద్ధత దేశభక్తి నైతిక విలువలను పెంపొందించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 30 తేదీన జిల్లా కేంద్రంలోని సమీక ృత జిల్లా కలెక్టరేట్ భవనంలో నిర్వహించనున్న వీర్ బాల్ దివస్ ను పురస్కరించుకొని పాఠశాలలు కళాశాలలలో విద్యార్థులకు ఉపన్యాస వ్యాసరచన క్విజ్ డిబేట్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలడిగ్రీ కళాశాల బెండర డిగ్రీ కళాశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు దేశభక్తి, నైతిక విలువలపై అవగాహన కల్పించడం జరిగిందని, ధర్మం కోసం ప్రాణాలు అర్పించిన



వీర బాలల త్యాగాన్ని గుర్తు చేసి, వారి విలువలను సమాజానికి తెలియజేయడం వీర్ బాల్ దివస్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు

## 6న నూతన కాంగ్రెస్ సర్పంచ్లకు సన్మానం

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 24.(నినాదం):**
నిర్మల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మాన సభను నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ ఇన్చార్జి కూచాడి శ్రీహరి రావు బుధవారం తెలిపారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంటకు కార్యక్రమం ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి క ృష?రావు, ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు ముఖ్య అతిథులుగా హాజరవుతారని వివరించారు.



### జర్నలిస్టుల ధర్నాకు

## సంపూర్ణ మద్దతు తెలిపిన ఉద్యమకారులు



నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 24 (నినాదం):నిర్మల్ జిల్లా కేంద్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ శాంతియుతంగా నిర్వహిస్తున్న ధర్నాకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సంపూర? మద్దతును ప్రకటించింది.ఈ సందరరేగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నిర్మల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముష్కం రామక ృష? గౌడ్ మాట్లాడుతూ,జర్నలిస్టులు సమాజానికి అద్దంలాంటివారని, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి చేరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే బాధ్యతాయుతమైన వ ృత్తిలో వారు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. అలాంటి జర్నలిస్టులు నేడు తమ న్యాయమైన హక్కుల కోసం రోడ్డెక్కాల్సి రావడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రచయితల సంఘ కన్వీనర్ జాదవ్ పుండలికరావు మాట్లాడుతూ,ఇళ్ల స్థలాలకు సంబంధించిన జీవోలు ఉన్నాయని చెబుతూ సంవత్సరాల తరబడి కాలయాపన చేయడం తగదని విమర్శించారు. జీవోలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాల రూపంలో అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టులు పోషించిన కీలక పాత్రను ప్రభుత్వం మరచిపోకూడదని, ఉద్యమ స్వరాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వారు కీలకమైన పాత్ర పోషించారని గుర్తు చేశారు.కావున ప్రభుత్వం వెంటనే స్పందించి,అర్హులైన జర్నలిస్టుల జాబితాను పూర్తి చేసిఎలాంటి ఆలస్యం లేకుండాఇళ్ల స్థలాల సమస్యను సత్వరమే పరిష్కరించాలనిఈ ధర్నా వేదిక ద్వారా గట్టిగా డిమాండ్ చేశారు.ఈ న్యాయమైన పోరాటంలో జర్నలిస్టులకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారు స్పష్టం చేశారు.

## జర్నలిస్టుల నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన భీమేష్ ముదిరాజ్


జర్నలిస్టు రిలే నిరాహారదీక్ష దీక్షకు మద్దతుగా రాంజీగోండు స్మారక సమితి కన్వీనర్ కవి,కళాకారుడు పోలీస్ భీమేశ్ రెండో రోజు పాల్గొని మద్దతుతెలిపారు, జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకొని అన్ని విధాలుగా అండగా ఉండాలని వారికి ఇళ్ల స్థలాలు వెంటనే కెటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, జర్నలిస్టు ప్రజలకు ప్రభుత్వానికి వారదిగా ఉంటూ సమాజ సంక్షేమానికి, సమాజాన్ని చైతన్య చేయడంలో వారి పాత్రను కొనిఆడుతూ ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కారించే మార్గాలను చెపట్టాలని కొరారు,

## ఎమ్మెల్యే చొరవతోనే తాత్కాలిక షెడ్ల ఏర్పాటు




**గోదావరిఖని, డిసెంబర్ 24 (నినాదం):** గోదావరిఖని చౌరస్తాలోని సింగరేణి బ్యారెక్స్ తొలగింపు సమయంలో ఉపాధి సమస్యలు తలెత్తుతాయనే నేపథ్యంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌కూర్ చొరవతో తాత్కాలిక షెడ్లు ఏర్పాటయ్యాయని గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చిరు వ్యాపారులు తెలిపారు. ఈ మేరకు ఆర్ వన్ జీఎంతో కలిసి వినతి పత్రం ఇచ్చిన తర్వాత ఎదురుగా ఉన్న సింగరేణి స్థలంలో షెడ్లు వేసుకోవడానికి అనుమతి లభించినట్లు వెల్లడించారు.అలాగే చౌరస్తాలో మరోవైపు తొలగించిన దుకాణాల వ్యాపారులకు కూడా తాత్కాలిక షెడ్ సదుపాయం కల్పించేందుకు ఎమ్మెల్యే సహకరించారని పేర్కొన్నారు. రోడ్ల విస్తరణ పనుల్లో ఉపాధి దెబ్బతినకుండా చర్యలు తీసుకోవడం అభినందనీయమని తెలిపారు.నూతన షాపుల నిర్మాణం పూర్తయిన తర్వాత అద్దె గద్దులు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వ్యాపారులు పేర్కొంటూ, ఆయనకు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీనివాస్, మణెమ్మ, శ్రీనివాసరావు, తార, ఫారుక్, స్వామి, గూడూరి శ్యాంసుందర్, తార, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



**మంథని టౌన్ డిసెంబర్ 24 (నినాదం):** విద్యుత్ షాక్ తో పాడి గేదె మ ృతి చెందిన సంఘటన బుధవారం మంథని పట్టణంలో చోటు చేసుకుంది. మంథని పట్టణానికి చెందిన రైతు మూలపురుషోత్తం రెడ్డి పాడి గేదె గోదావరి వద్ద మేత మెస్తూ ఉండగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మ ృతి చెందింది. ఈ ఘటనతో రైతుకు సుమారు 70 వేల వరకు నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తూ ప్రభుత్వం నుండి నష్ట పరిహారం ఇప్పించాలని విద్యుత్ అధికారులను బాధితుడు కోరారు.

## ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**జమ్మికుంట, డిసెంబర్ 24 (నినాదం):**
జమ్మికుంట మండలంలోని చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన చిట్ల సంజీవ్(53) వ్యక్తిని ట్రాక్టర్ ఢీకొనడంతో చికిత్స పొందుతూ మ ృతిచెందాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8న జమ్మికుంట నుండి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తుండగా ఇల్లందకుంట వద్ద ట్రాక్టర్ డీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితుని వరంగల్ ఎంజీఎం కు తరలించి చికిత్స చేయిస్తుండగా బుధవారం మ ృతి చెందాడు. కాగా మ ృతుని కుటుంబ సభ్యులు మ ృతికి కారణమైన డాక్టర్ యజమాని ఇంటి వద్దకు శవంతో నిరసన తెలిపేందుకు వస్తున్నారని సమాచారం మేరకు ముందస్తుగా ఎసిపి మాధవి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.